నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 9 డిసెంబర్ 2025
పేజీలు 11





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరి పాలన సాగిస్తున్న అందులో కీలక పాత్ర పోషిస్తున్న తెలుగుదేశం పార్టీ తిరుపతిలో మాత్రం విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డిని ఎదుర్కోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిందిస్థాయి నాయకులపై ఆధారపడవలసి వస్తోంది, ఇంచార్జి మంత్రులు ఇద్దరు ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది కార్పోరేషన్ చైర్మన్‌లు ఉన్నప్పటికీ జాతీయ నాయకులను తిరుపతికి పంపి కరుణాకర్ రెడ్డిని విమర్శలు చేయించవలసి వస్తోంది. తిరుమల పరకామణి కేసులో టిటిడి మాజీ చైర్మన్ అయిన కరుణాకర్ రెడ్డి కూడా నిందుతుల జాబితాలో చేర్చాలని చంద్రబాబు నాయుడు పట్టు బడుతున్నారు. ఇటీవల పొలిట్ బ్యూరో సభ్యుడు జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య బృందం తిరుపతికి వచ్చి దర్యాప్తు అధికారి డీజీ రవిశంకర్ అయ్యన్నార్ ను కలిసి భూమన కరుణాకర్ రెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు దేశారు.

మిగతా 5లో..




# పెద్దదిక్కెవరు..?



- భూమనపై కత్తి కట్టిన చంద్రబాబు..
- భూమనపై మంత్రి ఎమ్మెల్యేలు పట్టించుకోరు..
- రాష్ట్ర పదవులు ఉన్నా ఏమి చెయ్యలేని పరిస్థితి..

8 లో



## నేడు తిరుపతి నుంచి షిర్డీకి ప్రత్యేక రైలు ప్రారంభం..

- వర్చువల్గా ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి
- మూడు రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనం

## కుప్పంలో ప్రయోగాత్మకంగా 'ఈ' సైకిళ్లు

- మహిళలు .. చిరువ్యాపారులకు లబ్ధి
- ఇన్ స్టాల్ మెంట్ రూపంలో కడ ద్వారా బంపర్ ఆఫర్
- 5 వేల డిపాజిట్.. ప్రతినెల రూ 899

### జనవరిలో సీ.ఎం చంద్రబాబుచే లబ్ధిదారులకు పంపిణీ

**కుప్పం,మేజర్ న్యూస్:** తన సొంత నియోజకవర్గం కుప్పంలో సి.ఎం చంద్రబాబు నాయుడు ఎలక్ట్రిక్ సైకిళ్లను మహిళలు, చిరు వ్యాపారులకు తక్కువ ధరకే అందేలా.. ప్రయోగాత్మకంగా 'ఈ' సైకిళ్లు పంపిణీకి



చర్యలు చేపట్టారు. ప్రజలకు ఉపయుక్తంగా పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు గాను పెద్ద ఎత్తున రాయితీతో ఈ సైకిళ్లు అందించేలా ఆదేశించారు. కుప్పం ఏరియా

మిగతా 2లో..



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

వివరాలు 2లో

8 లో

## వైకుంఠ ఏకాదశి , ద్వాదశి పర్వదినాల దృష్ట్యా ఉన్నతాధికారుల సమీక్ష

**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**






## సూర్య వార్తకు అధికారుల స్పందన కరవు

### సూర్య విలేకరికి తెదేపా మండలనాయకుడి బెదిరింపులు




**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వ ఉన్నత ఆశయాలను ప్రజలకు చేరవేస్తూ అదేవిధంగా అవినీతి అక్రమాలను ఎండగడుతున్న నేటి దినపత్రిక సూర్య పై యాదవారి మండలానికి చెందిన తెదేపా మాజీ మండల అధ్యక్షుడు బెదిరింపు చర్యలకు పాల్పడడమే కాకుండా మాకు వ్యతిరేకంగా రాస్తే మీ అంతు చూస్తామని మీ పత్రికను లేకుండా చేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. కొంతమంది ప్రభుత్వ అధికారుల తీరు గురించి విమర్శనాత్మకంగా ప్రచురిస్తున్న నేటి దినపత్రిక సూర్య కథనాలకు ప్రభుత్వ అధికార్లు పర్యవేక్షణ కరువైనందున బాధితులు లిఖిత పూర్వకంగా అలాగే వీడియో పరంగా తమ ఆవేదనను వెల్లిబుచ్చడంతో వారికి న్యాయం జరిగే విధంగా వారికి అండగా ఉంటూ వార్తలు ప్రచురిస్తున్నాయి. అందులో భాగంగానే యాదమరి మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో తమ అనుభవంలో ఉన్న గ్రామ కంఠం ఇంటి స్థలాలకు పట్టా ఇవ్వాలంటే రెవెన్యూశాఖలో విలేజ్ రెవెన్యూ అధికార్లు

మిగతా 2లో..

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఆర్ఓ



మోహన్ కుమార్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు మెస్‌చార్జీల పెంపుకై సీఎంకు వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్షణం పెంచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు వినతి అందజేశారు. ఈ మేరకు సోమవారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి హాస్టల్స్ లో బీసీ విద్యార్థుల సమస్యలను తెలియజేశారు. డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రోజుకు 150 రూపాయలు పెంచాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు



నెలకు 500 రూపాయలుకు పెంచాలని, రాష్ట్రంలో అన్ని బీసీ హాస్టల్స్ కు శాశ్వత భవనాలు కేటాయించాలని, బీసీ లేడీస్ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసి బిసి బాలికల మాన, ప్రాణ, రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజు సడలింపు నిబంధనలను అనుగుణంగా బీసీ విద్యార్థులకు కూడా ఫీజు సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి బిసి విద్యార్థులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారన్నారు.

## చేతివృత్తులతో మహిళలకు ఆర్థిక భరోసా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చేతివృత్తులతోనే మహిళ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు అన్నారు. రాస్ జన్ శిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో సోమవారం తుమ్మలగుంట క్లస్టర్ జనార్ధన్ కాలనీలోని కమ్యూనిటీ హాలు ను మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తు ల్లో శిక్షణ తీసుకుని కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంలా నిలవాలన్నారు. చేతివృత్తులు నేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలను పొంది తద్వారా చిన్న చిన్న యూనిట్లు స్థాపించే స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. పొదుపు అప్పులకే పరిమితం కాకుండా పిల్లలను



బాగా చదివించి నైతిక విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు చేతి వృతులు నేర్చుకుని, పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం టైలరింగ్ శిక్షణకు విచ్చేసిన మహిళలకు ముడి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, మునిరాజా, నీలమ్మ, 50 మంది మహిళలు పాల్గొన్నారు.



## జాతీయ పోటీలకు ఎస్పిడబ్ల్యూ విద్యార్థినిలు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కాకినాడ డిఎస్ఎ స్టేడియం వేదికగా నవంబర్ 29 రెండు రోజులు పాటు జరిగిన అండర్ 19 జిమ్నాస్టిక్స్ పోటీలలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ సాటి వివిధ పథకాలు సాధించి జనవరి 14 నుంచి జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో వివిధ పథకాలు సాధించి విద్యార్థులను సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అభినందించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం రాష్ట్రానికి టీటీడీ సంస్థకు గర్వకారణం అని చెప్పారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాయి సమితిని పాల్గొన్నారు.

## కుప్పంను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీఎం లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీ.ఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులోని గుడిపల్లె రోడ్డు సర్కిల్ నుండి పెద్దపర్తికుంట గ్రామం వరకు రూ.5.16 కోట్లతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఇన్నాళ్లుగా ఇరుకుగా.. ధ్వంసమైన రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారని,ప్రజలు ఇబ్బందులను తొలగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు.త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.కె



ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ,టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్,రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కౌన్సిలర్లు సురేష్ కుమార్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, సోము శేఖర్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, నియోజకవర్గ యువత అధ్యక్షులు ప్రశాంత్ స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో
## మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేకపూజలు ,అభిషేకం, హారతులు నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు,పుర ప్రజలు పాల్గొన్నారు.



## గూడూరుని తిరిగి నెల్లూరులో కలపాలి

**కోట, మేజర్‌న్యూస్** గత ప్రభుత్వం చేసిన తప్పిదాలలో పెద్దతప్పిదం గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలపడమని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సారంగం రమేష్ బాబు, కోటంరెడ్డి శరత్ చంద్ర రెడ్డి లు అన్నారు. కోటలోని డాక్టర్ రమేష్ బాబు కార్యాలయంలో వారు మాట్లాడుతూ గూడూరును తిరుపతి జిల్లాలో కలప దం వల్ల ప్రజలు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నా రని పేర్కొన్నారు. గూడూరులో తిరిగి నెల్లూరు జిల్లాలోని కలపాలని వారు డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి వార్తలు

## కుప్పంలో ప్రయోగాత్మకంగా 'ఈ' సైకిళ్లు

డెవలప్మెంట్ అథారిటీ (కడ) ద్వారా ఇదివరకే సుమారు 800దాకా ఇ సైకిళ్లను చిరువ్యాపారులు, డ్వాక్రా సంఘాల మహి ళలకు అందజేశారు. ఇప్పుడు మరో మారు కడ ద్వారా ప్రజలకు ఈ - సైకిళ్లను రాయితీతో అందిం చేలా నిర్ణయించారు. ప్రజలు, లేదా ఉద్యోగులు ఎవరైనా ఈ సైకిళ్లను ఒకేసారి మొత్తం ధర చెల్లించకుండా డిపాజిట్ సొమ్ము, అనంతరం ఇన్ స్టాల్మెంట్ రూపంలో ప్రతినెలా అప్పు తీరే దాకా చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టారు. మహారాష్ట్రకు చెందిన ఇ- మోటరాడ్ సంస్థ ఈ ఇ-సైకిళ్లను రాయితీతో అందించేందుకు ముందుకు వచ్చింది. ప్రముఖ క్రికెటర్ ఎం. ఎస్. ధోనీ ఈ బ్రాండ్ కు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఒక ఇ సైకిల్ ధర మార్కెట్లో 37వేలు పలుకుతోంది. హోల్సేల్ ధర 31 వేలుగా నిర్ణయించారు. కుప్పం ప్రాంత ప్రజలకు కేవలం 24వేలకు ఈ సైకిల్ ను దక్కించుకోవచ్చు. మగవారు, ఆడవారికి వేర్వేరు మోడల్స్ ఉన్నాయి. ఒకసారి సాధారణ ప్లగ్ తో చార్జింగ్ చేస్తే 40కి.మీ.ల మైలేజ్ వరకు నడపవచ్చు.ఇదిలా ఉంటే ఈ సైకిల్ ను సొంతం చేసుకోవాలంటే తొలుత దరఖాస్తు చేసుకోవడంతో పాటు రూ.5వేల నగదు డౌన్ పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అనంతరం నెలనెలా రూ.899లు రెండేళ్ళు పాటు చెల్లించాలి. ఈ - సైకిళ్లపై ప్రజలకు అవగాహన కల్పించేందు కై మండల కేంద్రాలు, సచివాలయాలు,కడ కార్యాలయం వద్ద డెమో ప్రదర్శనలు ఇస్తున్నారు.

## సూర్య వార్తకు అధికారుల స్పందన కరవు

పట్టా మంజూరు చేయాలంటే 10 వేలు రూపాయలు డిమాండ్ చేస్తున్నారని యాదమరి మండలంలో ని కట్టకింద పల్లి గ్రామనికి చెందిన ఆర్ చంద్ర మూర్తి భార్య ఆర్.గాయత్రి, వరదరాజులు పల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని సంతాగేటు వద్ద కాపురం ఉన్న శరవణ భార్య రమ్యలు ఆరోపణలు మేరకు నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రికలో ,, యాదమరి రెవెన్యూశాఖ లో పైసాలు ఇస్తేనే పనులు " అనే శీర్షిక వెలువడింది. సంబందిత మండల అధికార్లు స్పందించి విచారణ జరిపి తగు చర్యలు నివేదికను జిల్లా అధికార్లు కు నివేదికను పంపడం కరువైంది.అవినీతి అధికార్లుకు ప్రో స్థయిస్తూ మామండలం అధికార్లు పై ఎవ్వడు మిమ్మలను వార్తలు రాయమన్నారు అని యాదమరి మండలాని చెందిన అధికార పార్టీ కి చెందిన మాజీ మండల అధ్యక్షుడు, ప్రధమ శ్రేణి నాయకుడు ఫోన్ ద్వారా బెదిరించన వైనం సోమవారం సాయంత్రం జరిగింది. ఇప్పటికైనా సంభందించిన జిల్లా అధికార్లు అవినీతి వి ఆర్ ఓ లు పై సమగ్రమైన విచారణ జరిపి తమకి ఇంటి పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని భాదితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీల్లో ఎస్వీజేసీ విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నమయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన భగవద్గీత - 16వ అధ్యాయం, దైవాసుర సంపద్విభాగ యోగం ధారణ పోటీలలో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపల్ సి ప్రకాష్ ప్రతిభ చూపిన మొదటి స్థానం సాధించిన విద్యార్థి డి నిశాంత్ చక్రవర్తిని, రెండవ స్థానం సాధించిన జశ్వంత్ను ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటరమణమ్మ, డాక్టర్ వి ప్రసన్న లక్ష్మీ, కే యమున పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి శ్రీ పాదయశోనాయక్‌ని ఘనంగా సత్కరించిన శంకర్ యాదవ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ నీ అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుశంకర్ యాదవ్ కపిల తీర్థం దగ్గర ఉన్న తన ఛాంబర్ వద్దకు విచ్చేసిన కేంద్రమంత్రికి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. తన చాంబర్ కు కేంద్రమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. కేంద్రమంత్రికి యాదవులకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు . కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, తిరుపతి టిడిపి అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, రమేష్ యాదవ్, కిరణ్ యాదవ్, చిట్టి యాదవ్, సోము యాదవ్, హరి, సురేష్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు నూరు శాతం, ఫలితాలు రావాలి



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు. మండలంలో గురుకులాలో చదువుతున్న ఎస్ ఎస్ సి, ఇంటర్ నందు విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు తీసుకురావాలని డిప్యూటీ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి.వి మల్లేశ్వరరావు గురుకుల ప్రిన్సిపాల్ కిషోర్ కు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలన్ని గదులను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. చదువుతున్న విద్యార్థులను బాగా చదవాలని, రానున్న విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు తీసుకురావాలని, మంచి మార్కులు తెచ్చుకుంటే కోరిన చోట పై చదువులకు ప్రభుత్వం చదివిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొల్లేటి కొండయ్యకు నివాళులు అర్పించిన వినోద్ రెడ్డి



**కోట, మేజర్‌న్యూస్** కోట పట్టణానికి చెందిన సొల్లేటి పెద్ద కొండయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కోటలోని అరుణ థియేటర్ సమీపంలో ఉన్న కొండయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కొండయ్య పార్థీవదేహానికి వినోద్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారులు భాస్కర్, రమణయ్యలను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వినోద్ రెడ్డి వెంట కోట ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్, ఏవీ సుబ్రహ్మణ్యం, అద్దాల శివకుమార్ తదితరులు ఉన్నారు.

## సీఎం రమేష్ మాతృమూర్తి కర్మ క్రియల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేశ్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ ఇటీవల పరమపదించారు. కడప జిల్లా పొట్లదుర్తి గ్రామంలో జరిగిన వారి ద్వాదశ దిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శ్రద్ధాంజలి నటించి నివాళులర్పించారు. సీఎం రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సబ్సిడీపై ఉలవలు పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద వెలగటూరు నందు రైతులకు సబ్సిడీ పై ఉలవలు పంపిణీ చేశారు. 10 కేజీలు ఉలవలు రూ.120రూపాయలు గాడ్ నుంచి రైతులకు పంపిణీ చేశారు. కాగా రైతులు తప్పనిసరిగా పండించవలెనని, ఈ పంట నమోదు చేయబడుతుందని, విత్తనాల ఉలవలు విష పూరిత రసాయనంతో విత్తన శుద్ధి చేయబడినది నకావున రైతు పశువులు కానీ, తినడానికి కానీ వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపల్లి రైతు సేవ కేంద్రం సహాయకులు చంద్రనాయక్, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, మహేష్, మోహన్ రెడ్డి, చందు యాదవ్, వరదారెడ్డి, రాజుపల్లి బాలకృష్ణారెడ్డి సచివాలయ సిబ్బంది శ్రీకాంత్, పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.

## పీజీ ఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీ ఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎంహెచ్వో డా పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి శిక్షణకు పెద్దపంజాణి ఎంపీడీవో



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ తరపున వారం రోజులపాటు మైసూరులో జరిగే జాతీయస్థాయి శిక్షణా కార్యక్రమానికి పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ హాజరయ్యారు. గుజరాత్, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎంపీడీవోలు గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం, గ్రామపంచాయతీ ఆదాయాల పెంపుదల, సుపరిపాలన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ రూపకల్పన అమలు, పరిపాలన వికేంద్రీకరణ, రాష్ట్ర కేంద్ర స్థానిక ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో మైసూరులో శిక్షణ పొందుతారు. అబ్దుల్ నజీర్ సాబ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ శిక్ష ణా కేంద్రంలో మూడు రాష్ట్రాలకు చెందిన ఎంపీడీవోలు సోమవారం శిక్షణకు హాజం౯య్యారు. చిత్తూరు జిల్లా నుండి పెద్దపంజాణి, గంగవరం, శాంతిపురం, వెదురుకుప్పం, చౌడేపల్లి ఎంపీడీవోలు బాలాజి, సురేష్, ప్రేమ్ రాజకుమార్, పురుషోత్తం, లీలా మాధవిలు ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారు.

# కొండూరు పాలెంను పంచాయతీ చేయాలి

**సర్పంచి, పట్టపు కాపులు పిజిఆర్ఎస్‌లో విన్నపం**



**వాకాడు, మేజర్‌న్యూస్** గ్రామ పంచాయతీల పునర్విభజనలో భాగంగా కొండూరు పాలెం గ్రామమును పంచాయతీగా చేయాలని దుగరాజపట్నం గ్రామ సర్పంచి శ్రావణి, పట్టపు కాపులు కలిసి సోమవారం పి జి ఆర్ ఎస్ లో ఎంపీడీవో సాయి ప్రసాద్ కు వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా పట్టపు కాపులు, సర్పంచ్ శ్రావణి, వైకాపా నాయకుడు మహేంద్ర, ఆవుల రాము ఎంపీడీవో సాయి ప్రసాద్ తో మాట్లాడుతూ దుగరాజపట్నం పంచాయతీలోని తొమ్మిది గ్రామాలు ఉన్నాయని, 6 గ్రామాలు పట్టపు కాపురస్తులే జీవిస్తున్నారని తెలిపారు, పంచాయితీ పునర్విభజన లో కార్యక్రమంలో భాగంగా కొండూరు పాలెంను పంచాయతీగా ప్రకటిస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్ని ఎంపీడీవోకి సూచించారు, బంగాళాఖాతం సముద్రం ఆనుకొని ఉన్న గ్రామాలు నుండి కెనాల్ దాటుకొని దుగ్గరాజపట్నం గ్రామానికి వెళ్లాలని, వర్షాలు, తుఫానులు వచ్చిన బస్సు సౌకర్యం లేదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని తక్షణం దుగ్గరాజపట్నం పంచాయతీ నుండి కొత్తగా కొండూరు పాలెం పంచాయితీ ని ప్రకటిస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందన్ని తెలియజేశారు. ఎంపీడీవో సాయి ప్రసాద్ స్పందించి మాట్లాడుతూ విన్నపం మేరకు ఉన్నతాధికారుల దృష్టికి నివేదికను పంపిస్తానని చెప్పారు.

# టీచ్ టూల్ అబ్జర్వర్ ఉపాధ్యాయులకు శిక్షణ





**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బసవరాజ ఉన్నత పాఠశాల నందు సోమవారం టీచ్ టూల్ అబ్జర్వర్ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఎం ఈ ఓ నటరాజు రెడ్డి, రెడ్డప్ప శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ నారాయణస్వామి, గంగాధర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. నేడు ఉపాధ్యాయుల సంసిద్ధత, బోధనా సమయం, తరగతి గది సంస్కృతి, సహాయక అభ్యాస వాతావరణం, పాఠ్యాంశా నిర్వహణ, విద్యార్థులలో సహకార గుణాన్ని పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలు, విద్యార్థుల అవగాహన స్థాయి గుర్తించడానికి తరగతి గదిలో ఎలాంటి కృత్యాలు ఇవ్వాలో, తరగతిగది పరిశీలనలో విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ప్రత్యేకమైనటు వంటి యాప్ నందు నమోదు చేయడానికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్ నారాయణ, ఇంద్రాణి, బాలసుబ్రమణ్యం, రెడ్డమ్మ, రియాజ్ ఉన్నిసా, మాధురి, టీచ్ టూల్ అబ్జర్వర్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# 12వ తేదీన ధర్నాను జయప్రదం చేయండి..సిఐటియు



**గూడూరు, మేజర్ న్యూస్** అంగన్వాడీ సమస్యలపై ఈనెల 12న జిల్లా కలెక్టరేట్ వద్ద ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గూడూరు అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ. ఇంద్రావతి, బివిస్ ప్రభావతి, పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు వేతనాలు పలు డిమాండ్లపై సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఎఓ శిరీషకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్లు ఇ పెంచలమ్మ, జె లక్ష్మి, ఎస్కె ఆసియా బేగం, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపాలెంలో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలోని సోమవారం గుంట మడుగు లో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాలు మేరకు గొల్లపాలెం గ్రామానికి చెందిన ఇన్నమాల ఈశ్వరయ్య (35) తాగిన మత్తులో గొల్లపాలెం గ్రామం లోని ఊరికి ముందు ఉన్న గుంట మడుగులో సరదాగా ఈతకు మడుగులోనే ఇరికిపోయాడు, చుట్టుపక్కలపొలంలో పనిచేస్తు న్న వ్యక్తులు చూడడంతో వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబుకు, ఫైర్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసు లకు కు సమాచారం చేయడంతో ఎస్సై నిఖిల్ బాబు, ఫైర్ సిబ్బంది గుంటమడుగు లోని పడిన వ్యక్తి ఈశ్వర్లు గాలించే ప్రయత్నం చేశారు, చాలా సమయం వరకు కనిపించక పోవడంతో గజ ఈతగాళ్లు అయిన మత్స్యకారు లను రప్పించి పెద్ద వలలు సహాయంతో ఎట్టకేలకు బాడిని బయటకు తీశారు, అప్పటికే ఈశ్వరయ్య మృతి చెందాడు. ఎస్సై నిఖిల్ బాబు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు పంపించారు. ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి

# అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు . అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకు న్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# కళాశాలల రోడ్లలో వానొస్తే విద్యార్థులకు కష్టాలే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ కళాశాలల లోకి వెళ్లే రోడ్లు దుర్భరంగా తయారై తీవ్ర ఇబ్బందులు పడు తున్నా ఎంతోకాలంగా నిర్లక్ష్యంవీడడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే కళాశాల లోకి వెళ్లలేక విద్యార్థులు ఈ రహదారి పై గుంటలు ఇబ్బంది పడే విధంగా వర్షపు నీటితో ఎక్కువ కాలం మునిగి ఉంటున్నాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్, సిరామిక్, ఎస్కెఆర్ ఇంటర్ మీడియట్ కళాశాలల లోపలికి విద్యార్థులు బురదమయమైన అంతర్గత రోడ్లను, నిలిచివున్న మురికినీటిని దాటికుని వెళ్లేందుకు అనేక అవస్థలుపడుతు న్నారు. వర్షాకాలంలో ఒకటి, రెండు



రోజులు భారీ వర్షాలు కురిసినా ఆయా కళాశాలల్లో వర్షపు నీరు భారీగా నిలిచి పోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులుతరగతులకు వెళ్లాలంటే మోకాలి లోతు నీటినిబురద తొక్కుకుంటూ దాటాల్సిన అసౌకర్యంగా కళాశా లల ప్రవేశ మార్గాలు ఉన్నాయి. ఈ దుస్థితి షుమారు 15 ఏళ్లకుపైగా ఉంది. ఆయా కళాశాలల్లో విద్యా పరంగా ప్రభుత్వ నిధులు మంజూర వుతాయు. కళాశాల వెలుపలి సౌకర్యాలకు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాల్సి ఉంది. గడచిన పదేళ్ళలో అసౌకర్యంగా వున్న రోడ్ల మరమ్మత్తులకు ఎంపీ, ఎమ్మెల్యేల నిధులు మంజూరైన దాఖలాలు లేవు. దుస్థితిలో వున్న కళా శాలల ప్రవేశ మార్గాలకు మోక్షం కలగాలంటే ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించి తమ నిధులను కేటాయించి సహకరించాల్సిన అవసరంఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా కళాశాలల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కోరుతున్నారు.

### తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై

# పార్లమెంటులో ఎంపీ వాయిదా తీర్మానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, డ్రగ్స్ ఘటనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థినిని అదే వర్సిటీలో పనిచేస్తు న్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించడం, వ్యక్తిగతఫోటోలు, వీడి యోలను అడ్డుపెట్టుకుని బెదిరించడం అత్యంత హేయమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం తిరుపతి ప్రతిష్టకు దెబ్బతీస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వర్సిటీహాస్టల్ తనిఖీల్లో 20గంజాయి



ప్యాకెట్లు బయటపడటం క్యాంపస్ భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఎంపీ గురుమూర్తి అన్నారు. సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులు మాదకద్రవ్యాలకి లోనవడం అత్యంత ఆందోళనకరమని, దీనివల్ల విద్యా ర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన పేర్కొన్నా రు. బాలికలు,వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రక్షణ లేకపోవడం అత్యంత బాధాకర మని సూచించారు. ఈ ఘటన లపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్యాంపస్ భద్రతను బలోపేతం చేసి డ్రగ్-ఫ్రీ వాతావరణాన్ని ఏర్పరచాలని ఎంపీ గురు మూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.

# దళిత విద్యార్థిపై లైంగిక దాడి కలచివేసింది

### ఎంపీ ఎం గురుమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ ఓ దళిత విద్యార్థినిపై



లైంగికదాడి జరిగినఘటన మనస్సును కలచి వేసిందని తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురు మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన వర్సిటీ అధికారులకు, పోలీసులకు ఘటనకు కారకులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వీడియో సందేశంలో ఈ ఘటనపై మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదా యాలకు నెలవుగా ప్రతిష్టాత్మకంగా సంస్కృత వర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అటు వంటి వర్సిటీలో ఇలాంటి సంఘటనలకు తావులేదని హెచ్చరించారు. వర్సిటీలో తొలి సంవత్సరం బీఈడీ చదువుతున్న ఎస్సీ విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధింపు లు, బ్లాక్ మెయిల్ ఘటన వర్సిటీకి మచ్చ తెచ్చే విధంగా ఉందన్నారు. ఈ కేసులో వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్లకు ఇప్పటికే లేఖలు రాశామన్నారు. ఎస్సీ మహిళా విద్యార్థిపై జరిగిన దారుణ వేధింపులు అధికారం దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా విచారణ జరగేలా చూడాలని పోలీసులకు, వర్సిటీ అధికారులకు ఆయన సూచించారు. బాధితురాలు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేందుకు తగిన రక్షణ కల్పించి. ఆమె చదువు అంతరాయం లేకుండా మానసిక, విద్యా సంబంధిత సహాయం అందించాలని కోరారు.

# డిగ్రీ పరీక్షలు వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో మంగళవారం నుంచి జరగాల్సిన డీగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ అధికారులు సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎగ్జామినేషన్ డీన్ తో పాటు పరీక్షల నియంత్రణాధికారి తెలియజేశారు. అదే షెడ్యూల్‌ను 10వతేది బుధవారం నుంచి పరీక్షలు నిర్వహిస్తా మని తెలియజేశారు. ఈ విషయాన్ని వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల యాజయాన్యాలకు, ప్రిన్సిపల్ తెలియజేసినట్లు తెలిపారు.

# ఎన్‌ఓసీని రద్దు చేయాలని వినతి

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** భవాని శంకరాపురం గ్రామ పరిధిలో గ్రామకంఠం కింద 28, 17 1/2 ఎకరాలు ఉండగా సదరు మండల తహశీల్దార్ గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా శ్రీకాళహస్తికి చెందిన లోకేష్ యాదవ్‌కి ఎన్‌ఓసి ఇవ్వడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామ ప్రజలు




హుటాహుటీగా తహ సీల్దార్ ఆఫీస్ చేరుకుని మండలఎస్సై హరిప్రసాద్ సహకారంతో తహసీల్దార్ కి ఎన్‌ఓసీని రద్దు చేయా ల్సిందిగా కోరుతూ వినతి పత్రం గ్రామ ప్రజలు అందించారు.

# క్రీడలు దినచర్యలో భాగం కావాలి : వీసీ జెవి రమణ

### ముగిసిన వ్యవసాయ క్రీడా సాంస్కృతిక పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యుతో పాటు క్రీడలు దిన చర్యలు భాగం కావాలని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జేవి.రమణ అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం ఆధ్వర్యంలో నాలుగు రోజులు పాటు జరిగిన రెండవ దశ అంతర్ కళాశాల క్రీడా, సాంస్కృతిక పోటీలు సోమవారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జివి రమణ మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల శారీరకమానసిక బలాన్ని పెంపొందించేందుకు దోహదపడతా యని అభిప్రాయపడ్డారు. శ్రీవెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ సి సెల్వన్ విశిష్ట అతిథిగా పాల్గొన్న క్రీడలు సాంస్కృతిక అంశాలలో ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. క్రీడలలో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క విద్యార్థి క్రీడాంశాలలో






పాల్గొనాలన్నారు. అనంతరం ఎన్జీరంగా వర్సిటీ పరిధిలోని 19 కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు వివిధ క్రీడాసాంస్కృతిక వ్యక్తిత్వ పోటీలలో గెలు పొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో అన్ని క్రీడావిభాగాలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను బాపట్ల వ్యవసాయకళాశాల, సాంస్కృతిక వక్తృత్వ అంశాలలో ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీవిద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి.రామ చంద్రరావు, వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఎంవి.రమణ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ ఇన్ డాక్టర్ ఎం రెడ్డి శేఖర్, వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ రెడ్డి, వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థి వ్యవహారాల ప్రొఫెసర్లు, వ్యవసాయ కళాశాల బోధన, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా అమలవుతోంది : ఎంపీ దగ్గుమళ్ళ

**ఖేలో ఇండియా"పథకం ముఖ్య ఉద్దేశం, దాని వివరాలను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** క్రీడల అభివృద్ధి కోసం "ఖేలొఇండియా" పథకం భారతదేశంలో విజయ వంతంగా అమలవుతోందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. ఇది క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారులకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. న్యూఢిల్లీలో శీతాకాల పార్లమెంటు సమావేశాలు విజయవంతంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్‌ప్రగతితో పాటు, తాను ప్రాతి నిధ్యం వహిస్తున్న చిత్తూరు అభివృద్ధికి సంబంధించి, అంశాలను లోక్‌సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నా రు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరారు. దీనికి భారత ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ



ప్రసాదరావు సోమవారం మీడియాకు తెలిపారు. తాజాగా ఖేలో ఇండియా పథకం ముఖ్యఉద్దేశాన్ని, దేశ వ్యాప్తంగా ఒక రాష్ట్రం ఒక ఆట చొరవ కింద రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయాన్ని అందించిందా.., అలాగే కోచింగ్, క్రీడాపరికరాలు, సహాయక సిబ్బంది వంటి సాఫ్ట్ కాంపో నెంట్ల మంజూరు కోసం విడుదల చేసిన నిధులకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరగా ఇందుకు తక్షణమే స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ, సంబంధిత డేటాను సవివరంగా తెలియపరుస్తూ తనకు అందించినట్లుచిత్తూరుఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా ఆ పథకం అమలు వల్ల ఆంధ్రప్రదేశ్‌కు, చిత్తూరు పార్ల మెంటుకు వనగూరిన ప్రయోజనాలను తెలియాలని కేంద్ర యువజనుల వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖను కోరానని, దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ,ఖేలో ఇండియా పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేయడమే కాకుండా తాను కోరిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు చెప్పారు. నైపుణ్యమున్న క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఖేలో ఇండియా బాటలు వేస్తోందని ఆయన తెలిపారు. ఖేలో ఇండియా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుపతి టీడీపీకి..పెద్ద దిక్కెవరూ..?

**(మొదటిపేజీ తరువాయి)**

స్వామి వారి సొమ్ము చోరీ కేసులో ప్రధాన నిందితుడు రవికుమార్‌తో కరుణాకర్ రెడ్డికి సంబంధం ఉందన్నారు. అయితే విచారణకు వెళ్లి వాంగ్మూలం ఇచ్చిన తరువాత కరుణారన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌లపై పలు వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్యకాలంలో తిరుపతి వచ్చిన స్వచ్ఛ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ మరొక సారి కరుణాకర్ రెడ్డిపై తీవ్రమైన విమర్శలు చేశారు. కరుణాకర్ రెడ్డికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. దీనితో రాజకీయ వర్గాలలో కొత్త చర్చ ప్రారంబమైంది. తిరుపతిలో పలువురు కూటమి నాయకులు ఉండగా చంద్రబాబు ఎందుకు దిగువస్థాయి నాయకులపై ఆధారపడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. పల్లెల్లో మహా భారత యజ్ఞాలలో ఒకటవ కృష్ణుడు, రెండవ కృష్ణుడు వచ్చినట్టు రోజుకు ఒక నాయకుడు తిరుపతి వచ్చి కరుణాకర్ రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందంటున్నారు. కరుణాకర్ రెడ్డి నేరం చేసినట్టు సాక్ష్యాధారాలు ఉంటేవెంటనే అరెస్టు చేయాలే తప్ప ఉత్తుత్తి బెదిరింపుల వల్ల ప్రయోజనం లేదంటున్నారు. దీని వల్ల కరుణాకర్ రెడ్డి ప్రతిష్ట రాష్ట్ర స్థాయిలో పెరుగుతుందన్నారు. ఒక వేళ విమర్శలు చేయాల్సివస్తే స్థానిక నాయకుల ద్వారా చేయిస్తే సరిపోతుంది కదా అని సామాన్యులు సైతం ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్నారు, కూటమి ప్రభుత్వం ద్వారా స్థానిక జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ ఇక్కడే నివాసం ఉన్నారు. టిడిపి తిరుపతి పార్ల మెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే తిరుపతి నియోజకవర్గం ఇంచార్జి సుగుణమ్మ రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆమె కూడా తిరుపతిలోనే నివాసం ఉన్నారు. శావ్‌చైర్మన్ రవినాయుడు పుంగనూరు పరిశీలకునిగా కూడా ఉన్నారు. రుద్రకోటి సదాశివం రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అధికార ప్రతినిధి విజయకుమార్ రాష్ట్ర బయో డైవర్సిటీ కార్పొరేషన్ ఉన్నారు. టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాక రెడ్డి టిడిపిలో ఉన్నారు. జనసేన రాష్ట్ర నాయ కుడు పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా తిరుపతిలోనే ఉన్నారు. ఇక టిడిపి రాష్ట్ర నాయకులు పలువురు ఉన్నారు. తిరుపతిలో ఇంత మంది ఉన్నప్పటి కరుణాకర్ రెడ్డిని విమర్శించడానికి జాతీయ నాయకులను దిగుమతి చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని పలువురు అంటున్నారు. ఇంతమంది పదవులలో ఉన్నా పిల్లికి గంటకట్టేది ఎవరన్నట్టు పరిస్థితులు ఉన్నందున చంద్రబాబు బయటి నేతలపై ఆధారపడవలసి వస్తోందని సీనియర్ కార్యకర్తలు అంటున్నారు. సమర్థులైన వారికి పదవులు ఇస్తే ఈ సమస్య ఉండదని ఒక నాయకుడు వ్యాఖ్యానించారు. కరుణాకర్ రెడ్డినిఎదుర్కొనే నాయకుడి కోసం చంద్రబాబు నాయుడు ముమ్మర కసరత్తులో ఉన్నారు రాష్ట్రమంతా ఒక ఎత్తియితే తన పుట్టు పెరిగిన తిరుపతి గడ్డపై గట్టిగా పట్టు సాధించాలని ధీమాతో చంద్రబాబునాయుడు పావులు కదుపుతున్నాడు. తిరుపతిలో అసలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉండకుండా తుడిచి పెట్టుకుపోవాలని బలమైన నాయకుడు కోసం ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు ఏది ఏమైనప్పటికీ రాజకీయ చదరంగంలో ఏ రోజుకి ఏంజరుగుతుందో ఎవరికీ తెలియదు కదా? వేచిచూద్దాం ఏం జరుగుతుందో.

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 308 అర్జీలు... కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పీజీఆర్ ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యంవహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్సీ, జిల్లారెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 308అర్జీలు వచ్చాయని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# పోలీస్ కార్యాలయంలో మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వయంగా విని, అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలపై ఎస్పీ ప్రత్యక్షంగా విచారణ జరిపి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ చట్టపంమైన పరిష్కారం తక్షణం అందించాలనీ, ఫిర్యాదుల పరిష్కారంలో ఏ ఆలస్యం చేయరాదని స్పష్టంగా ఆదేశించారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలను గౌరవంగా విని, బాధ్యతతో పరిష్కరించాలి. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదు,అని అన్నారు. అలాగే జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్‌స్టేషన్, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని, ఆ ఫిర్యాదులు కూడా "మీకోసం- ప్రజాసమస్యల పరిష్కార వేదిక"లో భాగంగా పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ సంబంధిత అధికారులకు "చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఈ క్రమంలో మొత్తం 112 ఫిర్యాదులు స్వీకరించబడగా, వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు (శాంతి భద్రతలు) రవి మనోహరచారి, సీఐలు, పోలీసులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ పరిధిలో పీజీఆర్ఎస్‌కు 33వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాల యంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 9 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్‌ను కోరారు. తిమ్మి నాయుడు పాలెంలోని ఎన్.ఆర్.ఆర్. రెసిడెన్సీ వారు 20ఫీట్ రోడ్డు ఆక్రమించారు పరిష్కరించా లని, ఇంటి కొరకు టిడ్కోలో 25వేలు చెల్లించాము ఇల్లు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణపు ప్లాన్ పెండింగ్లో ఉంది పరిష్కరించాలని, వర్షానికి పాడైన రోడ్లు మారమ్మత్తు చేయాలని, పెండింగ్‌లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, న్యూ ఇందిరా నగర్‌లోని స్మశాన వాటికలో మౌళిక వసతు లు కల్పించాలని, డ్రైనేజీ కాలువల సమస్య పరిష్కరించాలని, గోవిందరాజస్వామి గుడి సమీపంలో ఫాస్ట్‌ఫుడ్ వలన ఇబ్బంది పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరిం చాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మునిసిపల్‌ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిఈలు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



# ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడమే ప్రజావాణి లక్ష్యం

**డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో ప్రజల సమస్యలను నేరుగా విని వాటిని పరిష్కరించడమే లక్ష్యమని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తమ వినతులు అభ్యర్థనలు సమస్యలను వివరంగా తెలియజేశారని ప్రతి ఒక్కరి వినతిని శ్రద్ధగా వెంటనే సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయిని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండడమే జనసేన ధ్యేయమని చెప్పారు. ఆయనతో పాటు ప్రజావాణిలో ఏపీఐడిసి డైరెక్టర్ మల్హోత్ర వీర మహిళా ప్రాంతీయ కోఆర్డినేటర్ కోతనాటి రమాదేవి లీగల్సేల్ ప్రతినిధి జయ లక్ష్మి పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు నాయుడు అభిమాని కుటుంబానికి మంచి గుర్తింపు

**తిరుపతి కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు అభిమాని కుటుంబానికి మంచి గుర్తింపు లభించింది. దీనిలో భాగంగా ఏపీ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా పెరుమాళ్ మధుబాబును నియమించిన విషయం అందరికీ విధితమే. పురస్కరించుకొని సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా కొర్లగుంటకు చెందిన పెరుమాళ్ మధుబాబు ప్రమాణ స్వీకారోత్సవం వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక యువత నాయకుడుగా పనిచేస్తూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, అలాగే తెలుగు యువత నేతగా అనేక పదవుల్లో నియమింపబడి తెలుగుదేశం పార్టీ వార్డు స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ బలోపేతానికి యుద్ధ సైనికులా కొర్లగుంటకు చెందిన పెరుమాళ్ మధుబాబు పనిచేశారు. మధుబాబు కష్టాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు గుర్తించి ఆంధ్రప్రదేశ్ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నుకోవడం పట్ల మధుబాబు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి పార్టీలో ఎప్పటికైనా కష్టపడ్డ వారికి ఫలితం దక్కుతుందన్న నమ్మకం ఉందని మధుబాబు స్పష్టం చేశారు. విజయవాడలో ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మధుబాబును టిడిపి రాష్ట్ర జిల్లా నేతలు, తెలుగు యువత ఘనంగా అభినందిస్తూ మధుబాబు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు.



## రాష్ట్ర ముదలియార్ కార్పొరేషన్ డైరెక్టుగా మణికంఠ ప్రమాణస్వీకారం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదలియార్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని బీసీ భవనంలో డైరెక్టర్‌గా పుంగనూరు జనసేన నాయకులు జి.మణికంఠ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకు నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## టిప్పర్ బోల్తా-త్రుటిలో తప్పిన ప్రమాదం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బలిజి మొండి వెంగనపల్లి సమీపంలో టిప్పర్ బోల్తా పడడంతో త్రుటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. సోమవారం బ్రాహ్మణపల్లి సమీపంలోని ఓ క్వారీ వద్దనుండి కంకరను నింపుకొని తీసుకు వస్తున్న టిప్పర్ బోల్తా పడింది. దీంతో ఎవరికి ప్రాణహాని లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పలు సమస్యలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పలు సమస్యలపై మండలంలోని పాలచురు గ్రామానికి చెందిన తిరుపతి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి గ్రీవెన్స్‌లో తహసీల్దార్ సి.హెచ్.హరికృష్ణకు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా శిదిలావస్థలో ఉన్న స్కూల్ బిల్డింగ్‌లపై ఎంఈఓ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు,నానో యూరియా వాడకం పెంచే విధంగా మండలంలోని రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టి నానో యూరియా వాడకం పెంచలన్నారు. అదేవిదంగా ఇళ్ల స్థలాల విషయంపై హౌసింగ్ ఏఈ వెంకయ్యతో చర్చించారు. మండలంలో ప్రజల సమస్యలను త్వరగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు ఉన్నారు.



## ముత్యాలమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పరిధిలో పూనేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవస్థానం మహా కుంభాభిషేక వేడుకల్లోఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమం, పూర్ణాహుతి, పూజాది కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, నాయకులు ఎల్బీఐ లోకేష్, నళిని, తిరుకుమరన్, నవీన్ కుమార్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో సంకటహర చతుర్థిహోమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న అంజంజి గణపతి సన్నిధానం వద్ద సంకటహర చతుర్థి హోమాన్ని దేవస్థానం ముఖ్య అర్చక ఎస్ఎంకె శ్రీను, దేవస్థానం పౌరోహితుడు అర్ధగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో చతుర్థి హోమాన్ని శ్రాస్రోతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి దంపతులు, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, దేవస్థాన అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## క్రీడలు శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితో సుబ్బయ్య భేటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మంగళగిరి తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖమంత్రి, క్రీడలుశాఖ మంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన విభాగ అధ్యక్షులు ఎం.దారునాయక్‌లను కలిసిన. ఏం.సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి, క్రీడా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన విభాగ అధ్యక్షులు. ఎం.దారునాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజనుల సమస్యలు, గిరిజన విద్యార్థులు కు పాఠశాలలో క్రీడలు పట్ల అవగాహన రావాలని వారికి సరైన ఆటలాడుకునేందుకు గ్రౌండ్స్ వివిధ రకాలైన ఆటలకు సంబంధించిన కిట్లను కోర్చులను ఇవ్వాలని మంత్రిని కోరడం జరిగింది, త్వరలోనే గిరిజన విద్యార్థులకు క్రీడాలు పట్ల అవగాహన చేసుకొనుటకై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.



## సంస్కృత వర్సిటీ ఘటనకు బాధ్యులను తొలగించాలి

### వర్సిటీ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన అడ్డుకున్న పోలీసులు...విద్యార్థి నేతలతో వాగ్వివాదం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో రెండు రోజుల క్రితం జరిగిన దారుణం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని, బాధ్యులను వర్సిటీ నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వర్సిటీ ఎదుట పెద్ద ఎత్తన నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలను వర్సిటీ అధికారుల చొరవతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్సిటీలో ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ తొలి ఏడాది చదువుతున్న విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేసి సెల్ఫోన్లో చిత్రీకరించి బెదిరింపులకు గురిచేయడం హేయమైన చర్యఅని ఆగ్ర హం వ్యక్తం చేశారు. బాధితురాలు గర్భందాల్చించిదని, అవమా నాన్ని భరించలేక టీసీ తీసుకుని తమ స్వస్థలానికి వెళ్లిపోయినట్లు సమాచారం అందిందని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్, శేఖర్ రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమిన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తామన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులపై దురుసుగా ప్రవర్తించిన హెడ్ కానిస్టేబుల్ బాలమురళిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. వైఎస్సార్సీపీ ఎస్వీయూ విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ వర్సిటీ ఎదుట అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, చెంగల్‌రెడ్డి, పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రేమ్‌కుమార్, సుందర్ రాజు, శివకుమార్, స్వరూప్ కుమార్, యశ్వంత్ రెడ్డి, వినోద్ కుమార్, రఫీ, ప్రదీప్ కుమార్, భాస్కర్‌యాదవ్, ఉత్తరాదివిజయ్, వినోద్‌కుమార్, నాగేశ్వర రావు, హరి నాయక్, తిరువర్ధన్ రెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రేమతో ఆదరించండి

### ఎంఈఓ మార్కండేయ నాయుడు మార్కండేయ నాయుడు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** దివ్యాంగులను ప్రేమతో ఆదరించా లని ఎంఈఓ మార్కండేయ నాయుడు అన్నారు సోమవారం మిట్టూరు భవితస్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు దివ్యాంగులను ప్రేమతో గౌరవించి ఆదరించి అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జియో వేలు అయ్యి ఆర్‌పిలు మనోహర్ రాజేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రతి ఒక్కరు ఆసరాగా నిలవాలి

### అంగవికలాంగుల దినోత్సవ వేడుకల్లో ఎంపీడీవో చంద్రశేఖర్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరు దివ్యాంగులకు ఆసరాగా నిలవాల్సిన అవసరం ఉందని సత్యవేడు ఎంపీడీఓ చంద్ర శేఖర్ కోరారు. సోమవారం మండల పరిధిలోని నరసరావు అగ్రహారం పాఠశాలలో ఎంఈఓ రవి అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంఘిక, సాంస్కృతిక, మానసిక అంశాల సమాహారమే అంగవికలతగా పేర్కొనవచ్చునన్నారు. క్రీడా పోటీల్లో విజేతలైన ఇద్దరు దివ్యాంగుల పిల్లలకు ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రశంసా పత్రాన్ని అందించారు. అనంతరం ఇరుగుళం గ్రామంలో నడుస్తున్న స్వచ్ఛంద సంస్థ అందించిన వితరణతో భోజన ప్లేట్లు దివ్యాంగుల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఉష, ఫిజియోథెరపిస్టు విజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం సురేష్, ఐఇఆర్టీలు దివ్యకుమారి, వెంకటరత్నం, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు సచివాలయంలో సోమవారం వెదురుకుప్పం మండలం జడ్పిటిసి సభ్యులు చలంపాళ్యం సుకుమార్ రైతులకు యూరియా పంపిణీ చేశారు. రైతులు యూరియాను వినియోగించుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ దేశమ్మ, వైఎస్ఆర్సిపి మండల కార్యనిర్వహ కార్యదర్శి మునస్వామి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న నృత్య కళాత్మక పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రెండవ దశ అంతర కళాశాల క్రీడా సాంస్కృతిక పోటీలలో భాగంగా మూడవరోజు జరిగిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అథ్లెటిక్ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.రెడ్డి శేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా మూడవరోజు సెటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్, చదరంగం, వంటి విభాగాలలో విద్యార్థిని విద్యార్థులు పోటీపడి తమ ప్రతిభను ప్రదర్శించారు. చదరంగం విభాగంలో ఎస్వీ వ్యవసాయ కళాశాల, బాల్‌బ్యాట్మెంటన్‌లో ఉదయగిరి వ్యవసాయ కళాశాల, 100మీటర్ల పరుగు పందెంలో తాడిపత్రి వ్యవసాయ కళాశాల, 200మీటర్ల పరుగు విభాగంలో ఎస్వీ వ్యవసాయ కళాశాల విజేతలుగా నిలిచారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ డాక్టర్ కే.హరిప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





## భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో పిల్లలకు అన్నదానం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని విట్టయ్యపాలెంగ్రామనికి చెందిన ముని కుమారి, వినోద్ దంపతులు డిసెంబర్3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సోమవారం సూళ్లూరుపేట మండల కేంద్రం భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో శ్రీచిల్డ్రన్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగ పిల్లలకు గత మూడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తు మనుషుల్లో ఇంకా మానవత్వం ఉందని ఈ దంపతులు నిరూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ భార్గవి, సంధ్య పాల్గొన్నారు.



## డీకే బద్రినారాయణకు ఘన నివాళి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** టిడిపి ఉమ్మడి జిల్లాల మాజీ ఉపాధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రా మికవేత్త డీకే బద్రినారాయణ మృతదేహానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఘన నివాళి అర్పించారు. సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెదేపా నాయకు లతో కలిసి బి.వి.రెడ్డి కాలనీలోని డికె బద్రి నారాయణ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహా నికి ఘననివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబం సభ్యులను పరామర్శించారు.



## అంజూరు జయమ్మకు మాజీ ఎమ్మెల్యే శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 23 వవార్డు కొండమిట్టి అంజూరు జయమ్మ ఆకస్మిక మృతి చెందారు. సోమవారం వారి పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీచైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యు లకు తన ప్రకార సానుభూతి తెలియజేశారు. ఈ మురళియాదవ్, పటాన్ ఫరీద్, శరవణకుమార్, శ్రీవారి సురేష్, మణి పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర కీలకం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర కీలకమని వెదురుకుప్పం వ్యవసాయ అధికారిని వనిత అన్నారు. సోమవారం వెదురుకుప్పం వైయస్సార్ డిగ్రీకళాశాలలో వ్యవసాయ రంగంలో మహిళాసాధికారితపై అవగాహన కార్యక్ర మం జరిగింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మహిళలపాత్ర ఎంతో ముఖ్యమై నదని వివరించారు. మహిళలు వ్యవసాయ రంగా అభివృద్ధికి మార్గదర్శకులు కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద, ఐక్యూ కోఆర్డినేటర్ వెంకటేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షపు నీరుతో తెగిపోయిన రెడ్డిగుంట ఎస్టీ కాలనీ రోడ్డు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుండ్లకండ్రిక పంచాయతీ రెడ్డిగుంట ఎస్టీ కాలనీకి రోడ్డు సోమవారం మధ్యాహ్నం మూడు గంటలు ప్రాంతంలో నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. రెడ్డిగుంట ఎస్టీ కాలనీకి వెళ్లే రోడ్డు సుమారు 25అడుగుల దూరం కొట్టుకుపో యింది. ఈ ప్రాంతాలు నుంచి నీరు గుడిమల్లం చెరువుకు వచ్చే మార్గంలో ఈ ఎస్టీ కాలనీ రోడ్డు ఉంది. సుమారు 30 మంది విద్యార్థులు ఎస్టీ కాలనీ నుంచి గుడిమల్లంకు విద్యా భ్యాసం కోసం వెళ్తారు. నీరు ఉధృతిగా ప్రవహి స్తుండడం వల్ల విద్యార్థులు విద్యకు వెళ్లేందుకు ఆటంకం కలుగుతుంది. గుండ్లకండ్రిగ నుంచి కుక్కలగుంట మీదుగా గుడిమల్లంకు వచ్చే దారి నుంచి రెడ్డిగుంట ఎస్టీ కాలనీకి ఈ మార్గం ఉంది. రెడ్డిగుంట ఎస్టీ కాలనీకి వెళ్లే మార్గంలో ప్రస్తుతం రోడ్డు తెగినకొద్ది దూరంలో కల్వర్టు ఉంది. అయితే తక్కువ నీరు వెళ్లే అవకాశం ఉండడంతో పక్కనే రోడ్డు నీటి ఉధృతికి తేగిపోయింది.



## సైన్స్ పెస్టివల్లో కిరణ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రీజనల్ సైన్స్ సెంటర్ వేదికగా ఈ నెల 6వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫెస్టివల్లో ఎస్వీ నగర్ లోని కిరణ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి పలు బహుమతులను గెలుచుకు న్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ జయ రామిరెడ్డి సోమవారం ఘనంగా అభినందించారు. ఆయన మట్లాడుతూ పాఠశాలలో అకడమిక్ విద్యతో పాటు విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు నూతన ఆవిష్కరణలవైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.




# రైతులకు చేయూతనివ్వడం ఓ వరం ఎమ్మెల్యే డా.నెలవల

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని పులివెంద్ర గ్రామం వద్ద వున్న వద్ద సూళ్లూరుపేటనియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ మొట్టమొదటి సమావేశం సోమవారం నిర్వహిచారు. ఈకార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ విచేశారు. ఈ కార్యక్రమం వ్యవసాయమార్కెట్ చైర్మన్ ఆకుతోట రమేష్ ఆధ్వ ర్యంలో నిర్వహిచారు. అనంతరం ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ నూతన కమిటీ డైరెక్టర్లకు, కార్యాలయ సిబ్బందికి దిశానిర్దేశం చేశా రు. వ్యవసాయమార్కెట్ చుట్టప్రక్కల గ్రామాలలోని రైతులకు మార్కెట్ కమిటీయార్డు ద్వారాఅన్ని సహాయసహకారాలు అందించాలని, అలాగే అభివృద్ధి కూడాజరగాలన్నారు. మన ప్రభుత్వం రైతులకు అందించాల్సిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు సకాలంలో అందిస్తుం దని దేశానికి రైతే వెన్నెముక అని ఎమ్మెల్యే తెలిపారు. పై కార్యక్రమం లో వైస్ చైర్మన్ ఓడూరు రవీంద్రారెడ్డి, సర్పంచ్ లక్ష్మి, బొమ్మన పళని, దొరవారిసత్రం టిడిపి నాయకుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, తడ టిడిపి నాయకుడు కెలివి సెల్వం, సుధాకర్‌రెడ్డి, కమిటీ మెంబర్లు పిరిమిటిపాడు గ్రామానికి చెందిన వంకా మునిరత్నమ్మ, తడ కండ్రిగ గ్రామానికి చెందిన గుణసుందరి, వేణుంభాకం గ్రామానికి చెందిన షేక్ షబ్బీర్, కొండూరు తెదేపానాయకులు సుధాకర్ రెడ్డి, అధికారు లు రమణమ్మ, కృష్ణమోహన్, రైతులు పాల్గొన్నారు.





## సీపీఎస్ రద్దు కోసం మూడవవిడత చైతన్య యాత్ర

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఓపిఎస్) అమలు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ సిపిఎస్ఈఏ) నాయకులు మూడవ విడత చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రెండవ రోజు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్,అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) జాయింట్ కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుమని శ్రీపూజ(ఐఎఎస్)లకు సిపిఎస్ రద్దు,పాత పెన్షన్ పునరుద్ధరణ,పెండింగ్ డిఎ, ఐఆర్‌లు విడుదల, నూతన పిఆర్సి అమలు కై రాష్ట్ర ప్రభుత్వంకు నివేదికను పంపించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు బాజీపఠాన్, అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర్ రావు, అనకాపల్లి జిల్లా ఏపీ సిపిఎస్ఈఏ సభ్యులు కిషోర్,కృష్ణ మోహన్ ఏపీ సీపీఎస్ఈఏ తిరుపతి జిల్లా కోశాధికారి చలపతి, ఏపీసిపిఎస్ఇఏ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు మాశాడ ఈశ్వర్, సభ్యులు రమేష్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కార్యక్ర మాన్ని సోమవారం తిరుపతి రూరల్ మండలం అవిలాల విలేజ్ హెల్త్ క్లినిక్ నందు నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది ఓరెంటియా సుట్సుగముషి అనే బాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ అలాగే సోకిన చిగ్గర్స్ కాటు ద్వారా వ్యాపింపజేస్తుందని, ఈ వ్యాధి సోకిన వారికి లక్షణాలు జ్వరం, చలి, తలనొప్పి కాటు వేసిన చోట నల్లటి మచ్చలు ఏర్పడతాయని, దీనికి వైద్యులు సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణ, అవిలాల టిడిపి అధ్యక్షులు సాంబశివరావు, బిజెపి అధ్యక్షులు మురళి, మెడికల్ ఆఫీసర్ ఉదయ్ శ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కీర్తి, ఏఎన్ఎం మల్లేశ్వరి, వాణి, ఆశా వర్కర్లు కవిత లత వాణి సిబ్బంది పాల్గొన్నారు.



## ద్విచక్ర చోదకులకు హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి : ఎస్సై భక్తవత్సలం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహన చోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్సై భక్తవత్సలం అన్నారు సోమవారం రామచంద్ర కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా తాగి వాహనాలు నడిపితే పోలీస్ కేసులు నమోదు చేస్తామన్నారు లైసెన్స్ లేకుండా నడిపిన హెల్మెట్ లేకపోయినా రూపాయిలు 5000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి క్షేమంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మా రోడ్డుని మేమే మరమ్మతులు చేసుకొంటున్నాం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట మండల పరిధిలోని పులికాట్ సరస్సు మధ్యలో తీర ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం 20 సంవత్సరాల క్రితం రోడ్డును ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతంలలో 3 పంచాయితీలు ఉన్నాయి. గ్రామాలు 20 పైన ఉన్నాయి. అందరికి ఇదే రోడ్డు మార్గం ద్వారా ఇటు సూళ్లూరుపేటకు అటు శ్రీహరికోటకు పోవాలన్నా ఈ రోడ్డే గతీ. అయితే ఈ రోడ్డు కురిసిన వర్షాలకు గుంటల మయం కావడంతో రాకపోకలకు అంత రాయడం ఏర్పడంతో ఆ తీర ప్రాంతాల ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో మా ప్రాంతాలకు రోడ్లు వేస్తా మంటారు, తరువాత అది మా చేతుల్లో లేదు దానికి పారెస్టు అడ్డొ స్తోందని చెప్పిస్తున్నారు. దీంతో ఆయా పంచాయితీలలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకుల సహాయ సహాకారాలతో మా సుమారు రూ.4 లక్షలతో గత 3రోజులగా మా రోడ్డును మేమే మరమ్మతులు చేసు కొంటున్నామని, ఈరోడ్డుకి నిధులు మంజూరు కోసం ఇటు నాయుకు లకు. అటు జిల్లా అధికారులకు మా గోడు వినిపించినా ప్రయోజనం దక్కలేదు. ఇక నైనా అటు పాలకులు ఇటు అధికారులు మా గ్రామాల మీద దృష్టి పెట్టి మా రోడ్డుకు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని తీర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



# విద్యార్థులకు సామాజిక సేవ ఎంతో అవసరం

## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్ న్యూస్** విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విద్యార్థులకు సామాజిక సేవ ఎంతో అవసరమని ఎన్ ఎస్ ఎస్ ,ఎన్సీసీ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత స్పృహ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నాయుడుపేటలోని తుమ్మూరు గ్రామంలో శ్రీ పెసల గుర్రపశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సర్వీస్ స్పెషల్ క్యాంప్‌ను మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సేవా భావం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. ఈ క్యాంప్‌ల ద్వారా విద్యార్థులు గ్రామాలలోని మౌళిక వసతులు, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎంతో దోహద పడడంతో పాటు వారిలో దేశభక్తి పెంపొందుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్,ఎన్సీసీ, విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతా స్పఅహ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది అని అన్నారు. వారు చేసిన సేవ సమాజంలో మార్పుకు దారితీస్తుంది అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ అనేది కేవలం సేవా కార్యక్రమం మాత్రమే కాదు, అది విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకం అని అన్నారు. సమాజం పట్ల బాధ్యత, సేవాభావం, క్రమశిక్ష ణను అలవర్చుకోవడంలో ఎన్ ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు. విద్యార్థులు కేవలం కళాశాలలో నే కాక, సమాజంలో కూడా మంచి పౌరులుగా నిలబడేలా ఈ సంస్థ మార్గనిర్దేశనం చేస్తోంది అని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీలో పాల్గనే విద్యార్థులందరూ భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయులుగా మారాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ విద్యార్థుల ట్రాన్స్‌ఫోర్టుకు రూ 15వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నగదును మాజీ ఎంపీ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరు గురవయ్య, నాయకులు మైలారి రాజశేఖర్, అవదానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



### భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో

## పిల్లలకు అన్నదాన కార్యక్రమం

### మనుషుల్లో మానవత్వం ఉందని నిరూపించిన మునికుమారి వినోద్ దంపతులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం విట్టయ్యపాలెం గ్రామనికి చెందిన మునికుమారి వినోద్ దంపతులు డిసెంబర్ 03 నా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా సోమ వారం అనగా 08 తేదీ సూళ్లూరుపేట మండల కేంద్రం భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగ పిల్లలకు గత మూడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు మనుషుల్లో ఇంకా మానవత్వం ఉందని ఈ దంపతులు నిరూపించారు. ఈ సందర్బంగా మునికుమారి వినోద్ దంపతులు మాట్లాడుతూ సూళ్లూరుపేట మండలంలోని పిల్లలకు శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ఆధ్వర్యంలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని పిల్లల అభ్యున్నతికి మరెన్నో కార్యక్రమలు చెపాడతామని అవిటి తనం అంటే శరీరానికే కానీ మనసుకి కాదుని అంగవైకాలయంతో ఉన్నవారిని హేళన చెయ్యడం మంచిపద్ధతికాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ భార్గవి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాచపాలెం చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం



**ఓజిలి,మేజర్ న్యూస్** ఓజిలి మండలంలోని రాచపాలెం చెరువులో గుర్తి తెలియని మగ శవాన్ని గుర్తించి స్థానిక ఎస్సై కుర్ర శ్రీకాంతుకు స్థానిక విఆర్ఓ కొండూరు వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై తెలిపిన వివరాలు మేరకు చనిపోయిన వ్యక్తికి సుమారు 35 నుండి 45 వయసు ఉన్నట్టు అంచనా వేశారు. చనిపోయిన వ్యక్తి సిమెంట్ కలర్ టీ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలియజేశారు. చనిపోయిన వ్యక్తి గత మూడు నాలుగు రోజుల క్రితం చెరువులో ఏదైనా ప్రమాదవశాత్తు, ఇతర కారణాలవల్ల పడిపోవడంతో అతని శరీరం బాగా ఉబ్బి, కుళ్లిపోయి, గుర్తుపట్టలేని స్థితిలో ఉందని తెలియజేశారు. స్థానిక విఆర్ఓ ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. సదురు వ్యక్తి గురించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల ఓజిలి పోలీస్ స్టేషన్ నెంబర్ 9440796355 కు తెలియజేయాలని ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ తెలియజేయాలన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** డిసెంబర్ 21 నుండి డిసెంబర్ 23 వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పచ్చి కాపలం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి వై కృష్ణ చైతన్య కోరారు. సోమవారం వెదురుకుప్పం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం పైఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ 0.5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేపించాలన్నారు. ఇందుకుగాను మండలంలో 4237 మంది పిల్లలకు 32 బూతులు, మూడు రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 21వ తేదీ 32 పోలియో కేంద్రాలలో, 22 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి తప్పిపోయిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దామోదరం, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శోభారాణి, సిహెచ్ఓ మధుసూదన్, హెల్త్ సూపర్వైజర్లు ఈశ్వరి, పట్టుబాల కృష్ణారెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఏ డబ్ల్యుటీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తూ పంట కాలువలో పడి రైతు మృతి



**నాయుడుపేట, మేజర్ న్యూస్** పంట కాలువలో ప్రమాదవశాత్తు పడి రైతు వ్యవసాయకూలీ మృతిచెందిన సంఘటన పండ్లూరు పంచాయతీ పరిధిలోని వెంగమాంబపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. వెంగమాంబపురం గ్రామానికి చెందిన మర్రి గురుప్రసాద్(45) ఆదివారం ఉదయం ఇంటి నుంచి పండ్లూరు సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద పనులకు వెళ్లాడు. అక్కడి నుంచి పండ్లూరు సమీపంలో ఉన్న చెరువు కాలువ తూము వద్ద కూర్చుని ఉండగా ప్రమాదవశాత్తు జారి పంట కాలువలో పడిపోయాడు. అయితే గురుప్రసాద్ ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం కాలువ తూము వద్దకు వచ్చి చూసే సరికి కాలువలో పడి మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ బాబి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందినట్లుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

## మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం




**నాయుడుపేట,మేజర్ న్యూస్** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెల్లాలని వికలాంగ పిల్లల పట్ల జాలి, దయ కాకుండా ప్రేమను పంచాలని మండల విద్యాశాఖ అధికారి 2 మునిరత్నం అన్నారు. నాయుడుపేట లోని భవిత ప్రత్యేక పాఠశాల నందు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలను భవిత స్కూల్ టీచర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.మానసికంగా, శరీరకంగా ఎదుగుదల లేని పిల్లలకు మనం చూపించే ప్రేమే వారికీ ఔషదంగా పనిచేస్తుందన్నారు. ఈ పిల్లలను సమాజంలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని వారు తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి స్థాయికి తగ్గ బోధన అందిస్తున్నామన్నారు.సమాజంలోని వికలాంగుల హక్కులు, గౌరవాన్ని ప్రోత్సహించడం, వారి శ్రేయస్సు గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.శారీరక వైకల్యం ఉన్నప్పటికీ, వారి ఆలోచనలు, సామర్థ్యాలు, ప్రతిభ అపారమైనవని, వారిని సమాజంలో భాగం చేయాలని చెప్పారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని దివ్యాంగులు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణిం చాలన్నారు. దివ్యాంగులు తమలోని ప్రతిభతో వివిధ రంగాల్లో రాణిస్తూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలు స్తున్నారని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయుడుపేట రూటర్ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవారం నాగురయ్య మాట్లాడుతూప్రపంచ దివ్యంగుల దినోత్సవం డిసెంబర్ 3న జరగాల్సిన కార్యక్రమం వర్షాల కారణంగా జరగలేదని తెలిపారు.భవిత ప్రత్యేక పాఠశాల నందు ఉన్న పిల్లలకు ఎంతో చక్కగా టీచర్ తన పిల్లలు లాగా చూసుకోవడం చాలా సంతోషకరం అంతే కాకుండా పిల్లలు అలా పుట్టడం దేవుడు వరమ్మని తల్లిదండ్రు లు ఏమి కుంగిపోవద్దని వాళ్ళ భవిష్యత్తును ఇక్కడ ఉన్న టీచర్స్ అందరూ చాలా చక్కగా నేర్పిస్తూ వాళ్లని ఒక క్రమంలో సరి దిద్దుతారని తెలిపారు.టీచర్ నేర్పించిన విధాన బాటలో నడకలు వేస్తూ, మాటలు రాని విద్యార్థిని ఇప్పుడు అదే విద్యార్థి జాతీయ గీతం పాడడం అనేది చాలా సంతోషమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం, జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం మంజుల, డాక్టర్ లీల కుమార్, సుబ్రహ్మణ్యం, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**నాయుడుపేట అర్బన్ సిఐ బాబి.. 200 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమం**




**నాయుడుపేట ,మేజర్ న్యూస్** సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి అని ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్ ధరించడం ద్వారానే ప్రాణాలకు రక్షణ ఉంటుందని ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణ రక్షణ పొందాలని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు ఆదేశాల మేరకు సోమవారం నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ ప్రాంతంలో సుమారు 200 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ విక్రయ దారుని పిలిపించి 70 మంది ద్విచక్ర వాహనదారులు చేత హెల్మెట్లు కొనుగోలు చేయించి ధరింపజేశారు. ప్రాణ రక్షణ పొందాలన్నా, జరిమానాలు విధించకుండా ఉండాలన్న తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల సమయంలో తలకు గాయం కావ దంతోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నా యన్నారు. వాటిని నివారించాలంటే ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడమే పరిష్కార మార్గమన్నారు. ద్విచక్రవాహనం నడుపుతున్న ప్రతి వాహనదారులు విధిగా హెల్మేంట్‌ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. వాహనదారులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఎక్కవ మంది హెల్మేట్ ధరించక పోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వాహనదారులు తమ వాహనం నడిపే సమయంలో తమ కుటుంబం గురించి ఆలోచించి వాహనాలను నడపాలన్నారు. కొన్ని కారణాలచేత రోడ్డు ప్రమాదాల్లో కొందరు మరణించి ఆకుంటుభాలు వీధిన పడ్డ ఘటనలు మనం నిత్యం చూస్తున్నామ మన్నారు. అలా ఏ కుటుంబం రోడ్డు మీద పడకుండా ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. రోడ్డు ప్రమా దాల నివారణకు మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మేంట్ ధరించడం, అతివేగంగా ప్రయాణించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అర్బన్ సీఐ బాబీ వెం ఎస్ఐ ఆదిలక్ష్మి,పలువురు పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పశువైద్య శిబిరం



**పలమనేరు మేజర్ న్యూస్** మదర్ తెరిసా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో ఏడు రోజుల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రారంభమైంది. గంగవరం మండలంలోని మేలుమాయి గ్రామంలో 200కు పైగా పశువులకు భూటాక్ స్ప్రే చేయబడినది. లేగ దూడలకు డి వార్నింగ్ మందులు వెటర్నరీ డాక్టర్ శ్రీ వాణి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల సేవలు గుర్తించుకోవాలి

**జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** మన భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు, జైలు శిక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు, ఆఖరికి ప్రాణ త్యాగాలు చేశారు అని జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం తీసుకురావడం జరిగింది, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు, విద్యాసంస్థలు, స్వాతంత్ర సమరయోధులు యొక్క జయంతి , వర్ధంతి , రాజ్యాంగం నిర్మించినటువంటి రోజులు , ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఇలా ప్రాముఖ్యత కలిగినటువంటి రోజుల్లో కూడా స్వాతంత్ర సమరయోధులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. పాఠశాలలు విద్యాసంస్థలు ఉన్నాయని ఇలానే కొనసాగితే విద్యార్థులకు మన దేశ చరిత్ర, స్వాతంత్ర సమరయోధులు యొక్క కృషి పట్ల అవగాహన లేకపోవడం జరుగుతుందని, ఈ విషయం పట్ల ఆలోచన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, మణి, గంధం శ్రీను, మహేష్, కల్లపూడి వెంకటేష్, నవీన్, గోపి, చందు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టిఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్. సోమచంద్రారెడ్డి





**పలమనేరు మేజర్ న్యూస్** వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పలమనేరు పట్టణానికి చెందిన ఎన్. సోమచంద్రారెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే అనేక విభాగాలకు అనేక హోదాలలో నియమించిన పార్టీ తాజాగా ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులుగా సోమచంద్రారెడ్డిని పలమనేరు నియోజకవర్గం ఉపాధ్యాయ విభాగం అధ్యక్షులుగా బి.గోవిందరెడ్డిని, ఉద్యోగ,పెన్షనర్ ల విభాగం అధ్యక్షులుగా కె.నాగభూషణంలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మాపై నమ్మకం ఈ పదవులలో నియమించిన రాష్ట్ర పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి,పలమనేరు ఇంచార్జీ వెంకటేగౌడా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సమస్యలు పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో భాగ స్వాములవుతామన్నారు. విద్యారంగం అస్తవ్యస్తంగా తయారయ్యిందని, ఉపాధ్యాయులు పెన్షనర్ లు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరింపజేయాలన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఒకటిన్నర సంవత్సరాలుగా గ్రాట్యుటీ చెల్లించలేదని,వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీఎం చంద్రబాబుకు రజకుల సమస్యలను విన్నవించిన లక్ష్మయ్య

**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించిన రాష్ట్ర రజక జనసేవ అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య విన్నవించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రజక సంఘం రాష్ట్ర నేత అక్కినపల్లి లక్ష్మయ్య కలసి రజకుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అనంతరం అక్కినపల్లి లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అంశంపై గతంలో యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశామన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీలో రాయలసీమ కోస్తా ఆంధ్ర నుండి పదిమంది రజకులకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందన్నారు అలాగే దేవాదాయ శాఖ పాలకమండలి కార్యవర్గాలలో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించాలని అలాగే రజకులకు కూడా అవకాశం కల్పించాలని విన్నవించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశగా సానుకూలంగా స్పందించినట్లు అక్కినపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఆయనతోపాటు రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీని వేగంగా పరిష్కరించాలి

**రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, కరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కార%శీ% చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ ఎ కు వెళ్లకుండా రోజు వారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 2024వ సంవత్సరం జూన్ 15 వ తేది నుండి 2025 వ సంవత్సరం డిసెంబర్ 8వ తేదీ వరకు 68,998 వినతలు స్వీకరించడం జరిగిందని వాటిలో 58,594 వినతలు పరిష్కరించడం జరిగిందని మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులకు వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వినతలు అందజేశారని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన వినితులను ఫ్రీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టుకు రంగం సిద్ధం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగిన ఉదంతంపై పార్లమెంట్లో ఎంపీ గురుమూర్తి గల మెత్తారు. ఈ మేరకు వర్సిటీ అధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం ఈ విషయంపై ముందడుగు వేసింది. ఇప్పటికే జిల్లా ఎస్పీ విచారణాధికారిగా డీఎస్పీని నియమించి ముమ్మరంగా విచారణ చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులైన అధ్యాపకుల సెల్ఫోన్లను సీజ్ చేసి బాధితురాలు, వర్సిటీ అధికారుల ఫిర్యాదు మేరకు అధ్యాపకులను విచారించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా సంచలం సృష్టించి ఈ విషయంపై హోం మంత్రి అనిత సైతం స్పందించి విచారణ చేపట్టి సంబంధిత అధ్యాపకులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో మంగళవారం ఈ ఘటనకు సంబంధించిన అధ్యాపకులను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమైనట్లు విశ్వశనీయ సమాచారం.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అభినందనలు

**పసుపులేటి నవీన్ కుమార్ రాయల్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అరుదైన గౌరవం దక్కిన విషయం హర్షంతో తెలియజేయడం జరిగింది. ఉడుపి పుట్టిగే శ్రీకృష్ణ మఠం పీఠాధిపతి జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ పవన్ కళ్యాణ్‌కి అభినవ కృష్ణదేవరాయ బిరుదును ప్రదానం చేశారు. ఈ విశిష్ట గౌరవం ఉడుపిలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో లభించింది. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భగవద్గీత పూజా గదిలో దాచిపెట్టే గ్రంథం మాత్రమే కాదని, అది మన ప్రతీ నిర్ణయం, మనసులోని ప్రతీ సందేహం, ప్రతీ సమస్యకు మార్గనిర్దేశం చేసే గొప్ప జీవన గ్రంథమని పేర్కొన్నారు. భగవద్గీతను చదవడం మాత్రమే కాకుండా, దాని బోధనలను ఆచరణలో పెట్టినప్పుడే దాని మహత్తు స్పష్టమవుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఇంత ఉన్నతమైన గౌరవం లభించడంఎంతో ఆనందదాయకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. భగవద్గీత సందేశాలను సమాజానికి చేరవేయడంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషి ప్రశంసనీయమన్నారు.

## రేపటి నుంచి ఉపాధ్యాయులకు అర్హత పరీక్షలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు టెట్ తరహా అర్హత పరీక్షలను బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 9 సెంటర్లలోనూ, అలాగే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో 3 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. బుధవారం నుంచి 21వరకు జరగనున్న అర్హత పరీక్షలు ప్రతి రోజు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. హాల్ టికెట్లు వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులు పక్కా అర్ధగంట ముందే హాజరుకావాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించే ప్రసక్తి లేదన్నారు. మొదటి సెషన్ ఉదయం 9:30 నుండి 12:00 గంటల వరకు జరుగుతుంది. రెండవ సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:00 గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులకు కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి సందేహాలను ఉన్న సహాయ కేంద్రాలకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యా అభ్యర్థి తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు గల ఆధార్, ఓటర్, డ్రైవింగ్ లైసెన్స్ వెంట తెచ్చుకోవాలన్నారు. దివ్యాంగులకు 50 నిమిషాలు అదనంగా కేటాయించమని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, ట్యాబు, ల్యాప్టాప్, క్యాలిక్యులేటర్ వంటి పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు.

## పట్టుగూళ్ళ రైతులు ఆందోళన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టు రైతులు పలమనేరు సిల్క్‌ఫారం వద్ద ఆందోళనకు దిగారు. రైతుల కథనం మేరకువివరాలిలా ఉన్నాయి. కష్టపడి పండించిన పట్టుగూళ్ళకు మద్దతు ధర లేదని పలమనేరు మార్కెట్లో కిలో 400 నుండి టాప్ గుళ్ళు 700 కి వెళుతుంటే కర్ణాటక మార్కెట్ కోలార్‌లో రూ.700 నుంచి రూ.1000 వరకు అమ్ముతున్నాయని మద్దతు ధర లేకుంటే ఎలా అని బయట రాష్ట్రంలో మంచి ధర పలకడం పలమనేరులో రేటు లేకపోవడం ఏంటని వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి ఈ విధమైన వ్యవహారాలను నడిపిస్తున్నారని దయచేసి మంచిదరపోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తూ జాతీయ రహదారిలో కొంతసేపు ఆందోళన చేశారు. ఎస్ఐ లోకేష్ రెడ్డి రైతులను శాంతింప చేస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని అంతేకానీ ఈ విధంగా ధర్నా చేయరాదని ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.



## పేదల సంక్షేమం, సామాజిక న్యాయమే నిజమైన 'వందేమాతరం' : ఎంపీ



**తిరుపతి,రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతం 150 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక చర్చలో వైసీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రసంగించారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గీతం కేవలం పాట కాదని, సామాన్యులను స్వాతంత్ర్య సమరయోధులుగా మలిచిన శక్తి అని, అది దేశమాతకు ఆత్మ వందిదని అభివర్ణించారు. పేదలు, బలహీన వర్గాలు, రైతులు, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే నిజమైన దేశభక్తి అని ఎంపీ అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఈ భావజాలానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రయోజనం చేరే విధంగా పారదర్శకంగా, వివక్ష లేకుండా అమలు చేసిన ఈ కార్యక్రమాలు వందేమాతరం అర్థాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన తెలిపారు. ఇదే సందర్భంలో, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య విద్య ప్రైవేటీకరణ చేస్తూ పేద విద్యార్థులు డాక్టర్లయ్యే కలను దూరం చేస్తున్నారని, అన్నం పెట్టే రైతుకు కనీస మద్దతు ధర దక్కడం లేదని విచారం వ్యక్తం చేశారు. పాఠశాలలు, హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని చిన్నారులు ఆసుపత్రుల పాలవుతున్నారని, తిరుపతి సంస్కృత వర్సిటీలో విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధింపుల ఘటన దేశ ఆత్మను గాయపరిచేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వందేమాతరాన్ని గౌరవించడం అంటే చరిత్రను కీర్తించడం మాత్రమే కాదని, నేటి అన్యాయాలను ఎదిరించి, భరతమాత బిడ్డలందరికీ న్యాయం జరిగేలా చూడటమేనని వందేమాతరం నినాదంతో ఎంపీ తన ప్రసంగాన్ని ముగించారు.

## హెల్మెట్ వాడకం తప్పనిసరి: సీఐ

**తడ, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూళ్లూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రియమైన డ్రైవర్లకు, మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తుంది. మీ ఇంటిలో మీ కోసం పలు కరించేమనుషులు ఉన్నారు. అందుకే, మీప్రాణం మీ బాధ్యత. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 45%మరణాలు ద్విచక్ర వాహనదారుల అతి వేగం, హెల్మెట్ లేకపోవడం వల్లే జరుగుతున్నట్లు జాతీయ గణాంకాలు చెబుతున్నాయి. హెల్మెట్ మన తలకు 70% రక్షణ ఇస్తుంది. హెల్మెట్ వాడితే 40% ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అధ్యయనాలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో, తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న జాతీయ, రాష్ట్ర రహదారులపై రోజూ అధునాతన వాహనాలు వేగంగా ప్రయాణిస్తున్నాయి. చిన్న పొరపాటు కూడా కుటుంబాన్ని శాశ్వతంగా మార్చే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా అలర్ట్ తప్పనిసరి హెల్మెట్ వాడకం 2025 అక్టోబర్ నెలలో అలొనె దేశంలో 54,000 మంది హెల్మెట్ లేకుండా ప్రయాణించిన కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.



**తిరుపతి జిల్లా ఎస్పీ స్ఫూర్తిదాయక ఆదేశాలు...** తిరుపతి జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు, రైడర్–పిలియన్ రైడర్ ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. డిసెంబర్ 15 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు, మీ భద్రత కోసం మేము చేపడుతున్న చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయి. డిసెంబర్ 15 తరువాత జిల్లాలో "నో హెల్మెట్ – నో పెట్రోల్" నిబంధన కఠినంగా అమలు చేయబడుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంఘాలు, వ్యాపారవేత్తల సంఘాలు, విద్యాసంస్థలుప్రతి వేదికలో ప్రచారం జరుగుతుంది. తరువాత ఎంవి యాక్ట్ సెక్షన్. 194(డి) ప్రకారం హెల్మెట్ లేకపోతే రూ.1,000జరిమానా విధించబడుతుంది. చివరిగా హెల్మెట్ ఒక అలవాటు కాదు, మీ జీవితం, మీ కుటుంబ భవిష్యత్తును కాపాడే రక్ష కవచం. మీరు సురక్షితంగా ఇంటికి చేరడం మా పెద్ద విజయమని సీఐ ఎం.మురళీకృష్ణ తెలిపారు. తడ ఎస్సై కె.కొండప నాయుడు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేటి నుంచి 14 వరకు తొలగించే ప్రత్యేక అవగాహన శిబిరం సోమవారం తిరుపతి మండలం బ్రాహ్మణపట్టు గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి.లలితకుమారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గ్రామం లోని శుభ్రత, ఆరోగ్య అవగాహన, విద్య, పర్యావరణ సంరక్షణ వంటి అంశాలపై వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు వాలంటీర్లు ముందుకు వచ్చారు. ఈ ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామ ప్రజల్లో సానుకూల మార్పు లు తీసుకురావడమే లక్ష్యమని అధికారు లు తెలిపారు. ఇందులో హోం సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.బిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.భారతి, డాక్టర్.ఎస్.తులసి, ఐసిడిఎస్ సూపెర్వైసొర్ ఐసిడిఎస్ సూపర్వైజర్, 50 మంది ఎన్ఎస్ఎస్ పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మలు జాతరకు ముస్తాబు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**



శ్రీకాళహస్తి పట్టణంలో 10వ తేది నుండి జరుగు శ్రీకాళహస్తి పట్టణం 7 గంగమ్మలు జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గంగమ్మ మండపాలు వద్ద లైటింగ్స్, డెకరేషన్ భక్తులను ఆప్రాంత ప్రజలను ఆకట్టు కుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం టి.బాపిరెడ్డి, మండపాలు కమిటీలు ఆధ్వర్యంలో డెకరేషన్ చేయడం జరిగింది.





